01ATP17F_01ATP17F.qxd 17-11-2023 PM 11:15 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 18 నవంబర్ 2023 పేజీలు : 04


- చంద్రబాబుతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని నమ్ముతున్నారు
- మినీ మేనిఫెస్టో పథకాలపై అంతటా హర్షం వ్యక్తమవుతోంది
- భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత

# అరాచక పాలన పోవాలని ప్రజలంటున్నారు



మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**రామగిరి, నవంబర్ 17 ప్రభాతవార్త**

ప్రస్తుతం రాష్ట్రంలో సాగుతున్న అరాచక వైసీపీ పాలన పోవాలని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం మాదాపురం గ్రామంలో ఆమె బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో ఇంటింటికి వెళ్తూ మినీ మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలను ప్రజలకు వివరించారు. ఈ ప్రభుత్వంలో ఏపి ప్రభుత్వంలో ఏ ది: కాలం వస్తున్నాయి. రాని వారికి ఎందుకు ఇవ్వడం లేదన్నది ఆరా తీశారు. అలాగే మినీ మేనిఫెస్టో ప్రకారం ఏ ఇంట్లో ఎంత మందికి, ఎంత మొత్తం లబ్ది చేకూరుతుందన్నది లెక్కలతో సహా ఆమె వివరించే ప్రయత్నం చేశారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే.. మహిళల జీవితాలు కచ్చితంగా మారుతాయన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, ఇలాంటి సమయంలో కుటుంబం నడవాలంటే మహిళలకు ఆర్థిక చేయూతనందించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ప్రతి నెల 15 వందల ఆర్థిక సాయంతోపాటు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా వారికి 15వేల చొప్పున అమ్మకు వందనం వంటివి ఇస్తామన్నారు. నిరుద్యోగులకు 3వేల భృతితో పాటు ఉద్యోగాల కల్పన చేస్తామన్నారు. రైతులకు 20వేల పెట్టుబడి సాయం ప్రతియేటా అందుతుందన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన పథకాలన్ని అమలు చేస్తామని, ఇందుకు కచ్చితంగా గ్యారెంటీ మాది అని సునీత అన్నారు. ఈ ప్రభుత్వంలో లాగా సాకులు చూపి.. పథకాలు ఎగ్గొట్టే పరిస్థితి ఉండదన్నారు. మినీ మేనిఫెస్టోలో పథకాలపై అంతా హర్షం వ్యక్తమవుతోందని ఈ సందర్భంగా సునీత వ్యాఖ్యానించారు. ఈ ప్రభుత్వంపై మరీ ముఖ్యంగా రాప్తాడులో ఎమ్మెల్యే సోదరుల అరాచకాలపై ప్రతి ఒక్కరూ విసిగిపోయారన్నారు. ఈ ఎన్నికల్లో వారికి బుద్ది చెప్పేందుకు సిద్దంగా ఉన్నారని ఆమె వ్యాఖ్యానించారు.

# ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు మూతబడక తప్పదా..?!

-10 రోజుల క్రితం అధ్యక్షుడు సాదు కుళ్లాయిస్వామి రాజీనామా -ఈనెల 24తో ముగియనున్న డిపాజిట్ల సేకరణకు ఆర్బీఐ విధించిన గడువు -ఇప్పటికే ఐదుగురు డైరెక్టర్ల రాజీనామా చేయగా ఒకరిపై అనర్హత వేటు -పాలక మండలి రద్దు అయితే బ్యాంకు నిర్వహణ ప్రశ్నార్థకమే



ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు

**ఉరవకొండ, నవంబర్ 17 ప్రభాతవార్త**

ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు మూతబడక తప్పదని తెలుస్తోంది. షేర్ క్యాపిటల్ 1.2 కోట్ల రూపాయలు వసూళు చేసుకోవడానికి పాలకవర్గానికి రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా పొడగించి ఇచ్చిన 3 నెలల గడువు ఈనెల 24తో ముగియనున్నా షేర్ క్యాపిటల్ వసూళ్ళు జరుగ లేదు. పైగా బ్యాంకు అధ్యక్షులు సాదు కుళ్లాయి స్వామి ఈనెల 7వ తేదీన తన పదవికు రాజీనామా చేయడం, ఇదివరకే ఐదుగురు డైరెక్టర్లు గిద్దలూరి వెంకటేష్, సాదు వెంకటస్వామి, మీనుగ ఎర్రిస్వామి, పెద్దకోట్ల శ్రీనివాసులు, అనేగొంది ప్రవీణ్‌కుమార్ రాజీనామా చేసి వుండటం, ఒక డైరెక్టర్ ముల్లా షేక్ ఇంతియాజ్‌బాషాపై అనర్హత వేటు వేసి ఉండటం ఇందుకు బలాన్ని చేకూరుస్తోంది. ప్రస్తుతం బ్యాంకు పాలక మండలిలో ఉపాధ్యక్షులు చంగల మహేష్‌తోపాటు డైరెక్టర్లు కణేకల్లు ఖాజా మైనుద్దీన్, గాజుల నాగరాజు, పెద్దకోట్ల రమేష్ మాత్రమే మిగిలి ఉండగా వారు కూడా రాజీనామాలకు సిద్దమవుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. వివరాల్లోకి వెళితే... ఉరవకొండ పట్టణంలో 1934లో కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు ఏర్పాటైంది. అంచెలంచెలుగా ఎదుగుతూ గత 2007లో రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా గుర్తింపు పొంది 4,700 మంది వరకు రిజిస్టర్ సభ్యులతో దాదాపు 14 కోట్ల రూపాయల వరకు టర్నోవర్‌కు చేరుకుంది. అయితే పాలకవర్గాల నిర్వహణ లోపం, బోగస్ రుణాలు, రికవరీల్లో అక్రమాలతో గత 10 సంవత్సరాలుగా బ్యాంకు నష్టాల్లో కూరుకుపోయింది. ఈ క్రమంలోనే బ్యాంకు మనుగడ ప్రశ్నార్థకమైంది. ఫలితంగా 2021 సెప్టెంబర్ నుండి బ్యాంకులో లావాదేవీలు పూర్తిగా నిలిచి పోయాయి. ఈక్రమంలో బ్యాంకు విశాఖ కో ఆపరేటివ్ బ్యాంకులో విలీనానికి ప్రతిపాదనలు వెళ్లిన పరిస్థితుల్లోనూ ఈ ఏడాది జనవరిలో పాలకవర్గ ఎన్నికలు నిర్వహించగా పోలింగ్ అవసరం లేకుండా ఎన్నిక ఏకగ్రీవమైంది. ఫిబ్రవరి 24న ఆర్బీఐ పిడుగులాంటి సందేశం పంపుతూ బ్యాంకు మనుగడ సాధించాలంటే 2 కోట్ల రూపాయలు షేర్ క్యాపిటల్ (మూలధనం) సేకరించాల్సి ఉంటుందని ఇందుకోసం 6 నెలలు అనగా ఆగస్టు 24 వరకు గడువు విధించింది. అప్పటి వరకు రుణాల సేకరణగా వచ్చిన మొత్తాన్ని డిపాజిటర్లకు రోజుకు కేవలం 5 వేల రూపాయల వంతున చెల్లించేలా దిశా నిర్దేశం చేసింది. అయితే పాలకవర్గం ప్రయత్నాలు సఫలీకృతం కాకపోగా కేవలం 15 లక్షలు మాత్రమే షేర్ క్యాపిటల్ సేకరించగలిగింది. ఆర్బీఐ ఇచ్చిన గడువు ముగియగానే డబ్బు చెల్లిస్తామని పాలకవర్గం డిపాజిటర్లకు హామీ ఇచ్చి వుండగా ఆర్‌బీఐ షేర్ క్యాపిటల్ సేకరణకు పాలకవర్గానికి మరో 3 నెలలు గడువు నవంబర్ 24 వరకు ఇచ్చింది. అయితే ఆలోపు ఆర్‌బీఐ నిర్దేశం మేరకు షేర్ క్యాపిటల్ సేకరించడం అసాధ్యమని భావించిన పాలకవర్గం ఆర్‌బీఐలోని సెక్యూరిటీ డిపాజిట్ 2.94 కోట్లను వెనుక్కు తెచ్చి 1,300 మంది డిపాజిటర్లకు ఎఫ్‌డీలు, ఆర్డీలు, సీసీల మొత్తం 4.2 కోట్ల రూపాయలు సెటిల్ చేయాలని ప్రయత్నించింది. ఈ క్రమంలో అధ్యక్షుడితోపాటు డైరెక్టర్లు ఒకరి తరువాత మరొకరన్నట్లు రాజీనామాలు చేస్తుండటంతో బ్యాంకు మూతబడటం ఖాయమని తెలుస్తోంది.

**అగమ్యగోచరంగా డిపాజిటర్ల పరిస్థితి:**

కూలీ నాలీ చేసుకొని రూపాయి రూపాయి పోగుచేసి బ్యాంకుల్లో వివిధ అవసరాల కోసం డిపాజిట్ చేసిన డిపాజిటర్ల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. బ్యాంకులో ఎఫ్‌డీలు, ఆర్డీలు, సీసీలు చేసిన దాదాపు 1,300 మంది డిపాజిటర్లకు 4.2 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉండగా బ్యాంకుకు సంబంధించి ఆర్‌బీఐలో సెక్యూరిటీ డిపాజిట్లుగా 2.94 కోట్ల రూపాయలు ఉండగా బ్యాంకు 2.1 కోట్ల రూపాయలు నష్టాల్లో ఉంది. డిపాజిటర్లకు సెటిల్ చేయాలంటే ఆర్‌బీఐలో వున్న సెక్యూరిటీ డిపాజిట్లు తెచ్చుకోవడం ఒక్కటే మార్గంకాగా అందుకోసం బ్యాంకు లైసెన్సు రద్దుకు ప్రతిపాదనలు చేయాల్సి ఉంటుంది.

# కురుబల సంస్కృతి సాంప్రదాయాన్ని చాటాలన్నది గుడికట్ల ఉత్సవం ఉద్దేశ్యం

- జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు రాజహంస శ్రీనివాసులు




సమావేశంలో మాట్లాడుతున్న కురబ సంఘం అధ్యక్షులు రాజహంస శ్రీనివాసులు

**అనంతపురం ఓల్డ్‌టౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త**


కురుబల సంస్కృతి, సాంప్రదాయాలను చాటాలన్నదే గుడికట్ల ఉత్సవం ప్రధాన ఉద్దేశ్యమని జిల్లా కురువ సంఘం అధ్యక్షులు రాజహంస శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం అనంతపురం నగరంలోని జిల్లా కురువ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 19న జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో గుడికట్ల మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో 250 గుడికట్లను ఏకతాటిపైకి తీసుకొచ్చి ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. ఈ ఉత్సవానికి రాష్ట్ర నలుమూలల నుండి కురవల హాజరు కావాలన్నారు. గతంలో శ్రీకృష్ణదేవరాలయ కాలంలో హింపి కేంద్రంగా గుడికట్ల ఉత్సవం జరిగిందని తదనంతర కురువ సంఘం ఆధ్వర్యంలో అనంతపురం నగరం కేంద్రంగా గుడికట్ల ఉత్సవాన్ని నిర్వహిస్తుండడం సంతోషంగా వుందన్నారు. ఈ నెల 19న ఉదయం 8.30 గంటలకు కళ్యాణదుర్గంలోని ప్రింటర్ కళాశాల మైదానం వద్దకు అన్ని గుడికట్లు చేరుకుంటాయని అక్కడి నుండి 250 ట్రాక్టర్ల ద్వారా భారీ ఉత్సవ ర్యాలీ ప్రారంభమై కళ్యాణదుర్గం రోడ్డు నడుమ వంక క్లాక్‌టవర్ సుభాష్‌రోడ్డు రాజు రోడ్డు శ్రీకంఠం సర్కిల్ మీదుగా గుటికట్లు వాహనాలు జూనియర్ కళాశాల మైదానానికి చేరుకుంటాయన్నారు. కనకదాసు కళ్యాణమండపం అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ మాట్లాడుతూ జిల్లా చరిత్రలో గుడికట్ల ఉత్సవం సువర్ణ అక్షరాలతో నిలిచిపోతుందన్నారు. ఇలాంటి మహోత్సవ తలపెట్టిన తమకు ప్రతి గ్రామంలోని కురువ కులస్తులు వెన్నుదన్నుగా నిలిచారని అదే స్ఫూర్తితో ఈ కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు నారాయణ, కోశాధికారి నాగన్న, సంఘం ఉపాధ్యక్షులు పిడుగు కృష్ణమూర్తి, ఎల్ఐసి వెంకటేశ్వర్లు, జగదీష్, రామకృష్ణ, లోకనాథ్, సంఘం కార్యదర్శి బ్రహ్మానందం, లక్ష్మీ, సనప్ప, టీచర్స్ అసోసియేషన్ కొనకొండ్ల ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కులగణనను పకడ్బందీగా నిర్వహించండి

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు




కులగణనపైమాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరున్‌బాబు



హాజరైన కులసంఘాల నాయకులు, సంబంధిత శాఖల అధికారులు దృశ్యం

**శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:**

నవంబర్ 17వ తేది నుండి డిసెంబర్ 10వ తేది వరకునిర్వహించే కులగణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరున్‌బాబు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరం నందు కలెక్టర్ వివిధ కులసంఘాలు, పెద్దలు, ఎన్‌జిఓలతో కులగణన కార్యక్రమంసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కుల గణనపై టామ్‌టామ్ వేయించడం, ఇంటింటికి వాలంటీర్లు వెళ్ళి తెలియజేయడం జరుగుతుందన్నారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బందికి దీనిపై శిక్షణ ఇచ్చి డిసెంబర్ 10వ తేదిలోపు పూర్తిచేయాలన్నారు. సచివాలయ సిబ్బంది ఇంటింటికి వచ్చినప్పుడు ఆ ఇంటి యజమాన్ని తప్పకుండా వేలిముద్ర వేయాల్సి ఉంటుందని, ఇంటియజమాని అందుబాటులో లేనప్పుడు ఇంటి సభ్యులు వేలిముద్ర వేయవచ్చన్నారు. నెట్‌వర్క్ లేని ప్రాంతాల్లో నెట్‌వర్క్ వచ్చే చోటుకు వెళ్ళి ఈ కార్యక్రమం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కులగణన ద్వారా ప్రభుత్వం పేదలకు ఏమి చేయాలో సులభంగా గుర్తించవచ్చని, ప్రభుత్వ పథకాలు ఎవరెవరికి చేరుతున్నాయన్న వివరాలు పక్కాగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి సంఘం కార్పోరేషన్ ఛైర్మన్ పొగాకు రామచంద్ర, ఒక్కలిగ కార్పోరేషన్ ఛైర్‌పర్సన్ డా.నళిని, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, డిఆర్‌ఓ కొండయ్య, వివిధ కుల సంఘాలనాయకులు అధికారులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీలో వేగవంతంగా అభివృద్ధి పనులు

-వీడియోకాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డికి వివరించిన జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 17 ప్రభాతవార్త**

విజయవాడ ఏపి సెక్రటేరియట్ లోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుండి శుక్రవారం వివిధ విద్యా సంస్థల ప్రాజెక్టుల్లో మౌళిక సదుపాయాలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియోకాన ఫ్రెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ చాంబర్ నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీలో వేగవంతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. సెంట్రల్ యూనివర్సిటీలో ఇరిగేషన్ ఛానల్ ఏర్పాటుకు సంబంధించి నెలకొన్న సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. ప్రహరీగోడ నిర్మాణ పనులు మొదలు పెట్టడం జరిగిందన్నారు. యూనివర్సిటీకి విద్యుత్ సరఫరా చేసేందుకు 33 కెవి సబ్ స్టేషన్‌ను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. సెంట్రల్ యూనివర్సిటీలో భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో ఆర్డీఓ గ్రంధి వెంకటేష్, సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ హనుమాన్‌కెనడి, సెంట్రల్ యూనివర్సిటీ డీన్ ప్రొఫెసర్ జి.రామిరెడ్డి, ఏపిఎస్‌పిడిసిఎల్ సిఎండి సంతోష్‌రావు, పిఆర్ ఎస్ఇ భాగ్యరాజ్, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సురేంద్ర, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఇషాన్‌బాష, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైనవారందరూ లబ్ధిపొందడమే వికసిత్‌భారత్ ముఖ్యఉద్దేశ్యం

-జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:**

కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో అమలవుతున్న ముఖ్యపథకాలన్నీ క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులందరికి అందించడమే వికసిత్ భారత్‌కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని శ్రీసత్య సాయిజిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు డైరెక్టర్ ఆఫ్ బ్యాంకింగ్,మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ డైరెక్టర్ డా.కె.సంజయ్‌కుమార్, ఎడినోడల్ అధికారులతో కలసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 26వ తేది నుండి జనవరి 26 వరకు రెండు మాసాల పాటు వికసిత్‌భారత్ సంకల్ప యాత్ర ప్రారంభమౌతున్న నేపథ్యంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయసహకారాలతో విజయవంతం చేయాలని ఆదేశించారు. రెండు రోజుల క్రితం జార్ఖండ్ రాష్ట్రంలో ఈ యాత్రప్రారంభమైందని, వచ్చే యేడాది జనవరి 26 నాటికి అన్నిజిల్లాలో ఈ కార్యక్రమం పూర్తవుతుందన్నారు. ప్రతి రోజు రెండు గ్రామాల్లో ప్రచార రథం ద్వారా ఈ యాత్ర ప్రారంభమౌతుందన్నారు. ఆయా గ్రామ పంచాయతీలలో రెండు గంటల పాటు ఉండి ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉన్న అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి సంక్షేమ ఫలాలు అందేలా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆయుష్మాన్ భారత్, పిఎంజెఎవై, పిఎంగరీబ్ కళ్యాణ్‌యోజన, పిఎం ఆవాస్‌యోజన, పిఎం ఉజ్వలయోజన, పిఎం విశ్వకర్మ, పిఎం కిసాన్ సమ్మాన్,కిసాన్ క్రెడిట్‌కార్డు, హర్‌ఘర్‌జల్ (జల్‌జీవన్‌మిషన్), స్వామిత్వ, జన్‌ధన్‌యోజన, జీవన్‌జ్యోతి బీమా యోజన, సురక్షబీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పిఎంప్రణామ్, నానోఫర్టిలైజర్ తదితర పథకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని కలెక్టర్ తెలియజేశారు. డా.సంజయ్‌కుమార్ మాట్లాడుతూ, మధ్యతరగతి జనాభా కేంద్ర పథకాల ప్రయోజనాలను పొందేలా చూడడమే ప్రధాన లక్ష్యమన్నారు. అన్ని శాఖల అధికారులు పూర్తి సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. దీనికి జిల్లా స్థాయి కమిటీలో కలెక్టర్ ఛైర్మన్‌గా, జిల్లా ఎస్‌పితో కలసి 36 శాఖల అధికారులు కమిటీలో సభ్యులుగా కొనసాగుతూ కార్యక్రమాల బాధ్యతను చేపడతారన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా పంచాయతీ రాజ్ అధికారి శివకుమార్, డిఎంహెచ్ఓ ఎస్.వి.కృష్ణారెడ్డి, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, సిపిఓ విజయ్‌కుమార్, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్‌ఖాన్, ఐసిడిఎస్‌పిడి లక్ష్మికుమారి, గ్రామ, వార్డు సచివాలయాల కోఆర్డినేటర్ శివారెడ్డి, మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, డిఐపిఆర్ఓ ఎడి వేలాయుధం తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాలకే 50-శాతం పదవులు

- రాష్ట్ర సిఆర్.మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కొమ్మినేని శ్రీనివాసరావు

**శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:**

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 50శాతం పదవులను బడుగు బలహీన వర్గాలకే కేటాయించారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, సంస్కరణలు, అభివృద్ధిలో సారధించిన రికార్డులు అద్భుతమన్నారు.

ఇప్పటి వరకు 99 శాతం హామీలు నెరవేర్చడం జరిగిందని, లక్షా 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారని, 2.50 లక్షల మంది వాలంటీర్లుగా నియమించార న్నారు. దేశంలో ఎక్కడాల లేనివిధంగా రెండున్నర లక్షలకోట్ల రూపాయల నిధులను వివిధ స్కీములు ద్వారా ఒక్కరూపాయి అవినీతి లేకుండా పంపిణీ చేయడం జరిగిందన్నారు. లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్ళి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, 15 వేల గ్రామవార్డు సచివాలయాలను ఏర్పాటు చేసి ప్రభుత్వం చరిత్రసృష్టించిందన్నారు. "ఈజ్‌ఆఫ్‌డూయింగ్ బిజినెస్"లో రాష్ట్ర ప్రభుత్వం నెంబర్1గా నిలిచిందన్నారు. తీరప్రాంతాల అభివృద్ధిపై దృష్టి పెట్టి నాలుగు ఓడరేవులు, 9 ఫిషింగ్ హార్బర్లు నిర్మిస్తుందని, సాంప్రదాయే తర ఇంధన వనరుల ద్వారా లక్షమెగా వాట్లకుపైగా విద్యుత్ ఉత్పత్తికి శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలను తలపెట్టి ఐదింటిని ఇప్పటికే ప్రారంభించారన్నారు. సిబిఎస్ఇ సిలబస్, టోఫెల్ తదితర కొత్త విధానాలను ప్రవేశపెట్టిందని, మహిళల పేర్లమీద ఇప్పటికే 31 లక్షల ఇళ్ళ స్థలాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇవే కాకుండా 13 కొత్తజిల్లాల ఏర్పాటు, ఇంటి వద్దకే వివిధ ధృవీకరణపత్రాలు, రేషన్‌సరుకులు, పలుప్రాజెక్టులు, అభివృద్ధిపనులను ఆయన వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ ఎడి వేలాయుధం, మీడియాఅకాడమీ ఛైర్మన్ ఓఎస్‌డి శ్రీనివాస్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# 24వ తేదీలోపు జగనన్న విద్యాదీవెన జాయింట్ అకౌంట్ పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 17 ప్రభాతవార్త**

జగనన్న విద్యాదీవెన పథకం కింద విద్యార్థులు, తల్లిదండ్రులు జాయింట్ అకౌంట్ తెరిచే ప్రక్రియను ఈ నెల 24వతేదీలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జగనన్న విద్యాదీవెన పథకం కింద విద్యార్థులు, తల్లిదండ్రులు జాయింట్ అకౌంట్ తెరిచే ప్రక్రియపై ఆయా శాఖల అధికారులు, బ్యాంకర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న విద్యాదీవెన పథకం కింద జాయింట్ అకౌంట్ తెరిచే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి జాయింట్ అకౌంట్ ఓపెన్ చేయించాలన్నారు. దీనిపై బ్యాంకర్లు తగిన సహకారం అందించాలన్నారు. సమయం తక్కువ వున్న నేపథ్యంలో ఆయా కళాశాలల యజామాన్యాలతో మాట్లాడి అన్ని తరగతుల్లో ఎటువంటి డాక్యుమెంట్లు అవసరమవుతాయో విద్యార్థులకు తెలియచేయాలన్నారు. వచ్చే సోమవారం నుండి అన్ని బ్యాంకుల బ్రాంచ్‌ల పరిధిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌లతో మాట్లాడి జాయింట్ అకౌంట్ ఓపెనింగ్ ప్రక్రియను త్వరగా చేపట్టాలన్నారు.

జిల్లాలో 23 వేల మంది వరకు విద్యార్థులకు జాయింట్ అకౌంట్ ఓపెన్ చేయాల్సి వుందని, అకౌంట్ తెరిచే ప్రక్రియపై ప్రతిరోజు రిపోర్టులు అందించాలన్నారు. ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్‌రావు, డిటిడబ్ల్యుఓ అన్నాదొర, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, జిల్లా మైనార్టీ వెల్‌ఫేర్ ఆఫీసర్ మహమ్మద్‌రఫీ, ఎల్‌డిఎం సత్యరాజ్, బ్యాంకర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

04ATP17_04ATP17.qxd 17-11-2023 PM 10:59 Page 1



# కెజిబివి ఎస్ఓపై..హైస్కూల్‌హెచ్ఎంలపై ఎస్‌పిడి ఆగ్రహం

## - పాఠశాలల తనిఖీలో స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ ఆకస్మిక తనిఖీ

శింగనమల, నవంబర్ 17 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలను సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ శుక్రవారం మధ్యాహ్నం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలకు వడ్డిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. భోజనం పూర్తిగా ముద్దగా ఉండటంతో ఎందుకిలా ముద్దగా ఉందని ప్రశ్నించారు. ఎస్ఓ రెగ్యులర్‌వర్కర్ రాలేదని సమాధానం ఇవ్వడంతో ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మినరల్ వాటర్‌ప్లాంట్‌ను పరిశీలించగా అది ఎందుకు పరిశీలించ లేదని ప్రశ్నించారు. అదే విధంగా స్టోర్ రూమ్‌ను పరిశీలించి అక్కడ సరు కులు, కూరగాయలను పరిశీలించి వంకాయలు నాణ్యత లేకపోవడంతో ఎస్ఓను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎస్ఓ మాట్లాడుతూ.. కెజిబివిలో సిబ్బంది సమస్య ఉంద ని నేను ఉదో ్యగానికి రాజీ నామా చేయాలనుకుంటు న్నానని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో ఎస్‌పిడి ఆమెపై సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు రాజీనామా చేయాలనుకుంటే చే యండి.. ఎందుకు బ్లాక్ మెయిల్ చేస్తున్నారు.. మీ ప్లేస్‌లో కొత్త వారిని రిక్రూట్ చేసుకుంటామని తెలియజేశారు. వీటితోపాటు నాడు నేడు పనుల్లో సైతం లోపాలను గుర్తించారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు, సలహాలు అందించారు. మరల నెల రోజుల్లో వసానని అప్ప టిలోపు తప్పులన్నీ సరిదిద్దుకోవాలని ఎస్ఓకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనంఅయిన తర్వాత విద్యార్థులు బయట తిరుగుతుంటాన్ని గమనించి వారిని పిలిచి ఎందుకు బయట తిరుగుతున్నారని ప్రశ్నించడంతో ఆ విద్యార్థులు తమ టీచర్ సెలవు పెట్టిందని చెప్పారు. ఎస్‌పిడి హాజరు పట్టీని పరిశీలించి పాఠశాలలో పని చేస్తున్న సిబ్బందిలో సగం మందికిపైగా సెలవు లో ఉండటాన్ని గమనించి అందరికీ ఒకేసారి లీవ్‌లు మంజూరు చేయడాన్ని తప్పుబట్టారు. పాఠశాల పరిసర ప్రాంతాల్లో చెత్తా చెదారం ఉండటాన్ని గమని ంచి ఉపాధ్యాయులపై అసహ నం వ్యక్తం చేశారు. నాడు నేడు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి నూతన శోభన తీసు కొస్తే మీరు మాత్రం పాఠశాల పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోలేరా అని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంత రం విద్యార్థులకు ఆయన పాఠాలు బోధించారు. ఆయన వెంట ఏఎం ఓ చంద్రశేఖర్‌రెడ్డి, సీఎంఓ వేణుగోపాల్, ఎంఈఓ నరసింహరాజు, తది తరులు పాల్గొన్నారు.



భోజన నాణ్యతను పరిశీలిస్తున్న ఎస్‌పిడి శ్రీనివాసరావు



ఉపాధ్యాయుల హాజరు పట్టి పరిశీలిస్తున్న ఎస్‌పిడి



విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న ఎస్‌పిడి శ్రీ నివాసరావు



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న సమగ్ర శిక్ష ఎస్‌పిడి శ్రీనివాసరావు

# నేటి నుండి ప్రారంభం కానున్న సత్యసాయి 98వ జయంతి ఉత్సవాలు

## - 42వ స్నాతకోత్సవంలో ముఖ్యఅతిథులుగా రాష్ట్రపతి, గవర్నర్

పుట్టపర్తిరూరల్, నవంబర్ 17, ప్రభాతవార్త

భగవాన్ సత్యసాయి బాబా 98వ జయంతి వేడుకలు శనివారం నుండి ఈ నెల 23వ తేది వరకు అంగరంగ వైభవంగా జరగనున్నాయి.దేశ విదేశాల నుండి వచ్చే భక్తులసౌకర్యార్థం ట్రస్ట్ వర్గాలు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహిస్తున్నాయి. ఆనవాయితీ ప్రకారం 18న ఉదయం 08:00 గంటలకు సాయి సత్యనారాయణస్వామి వ్రతము, 09:00 గంటలకు వేణుగోపాల స్వామి రథోత్సవంతో ఈ ఉత్సవాలు ప్రారంభమౌతాయి. సాయంత్రం మాన్యఆరోరా బృందం సంగీతకచేరిని సాయికుల్వంత్ సభామందిరంలో నిర్వహిస్తారు. 19వ తేదిన మహిళా దినోత్సవం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు.ఉదయం ముఖ్యఅతిథులుగా రాజమాత ప్రమోదదేవి, కేంద్ర వ్యవసాయ శాఖ సంక్షేమ మం త్రి శోభ ప్రసంగం ఉంటుంది. సాయంత్రం సుధారఘునాథన్ బృందంసంగీత కచేరి ఉంటుంది. 20న ప్రత్యేక సంగీత కార్యక్రమాలు, భజనలు రాజేష్‌వైద్యనాథ్ బృందంచే సంగీత కచేరి నిర్వహిస్తారు. 21న శివశ్రీ స్కందప్రసాద్ సంగీత బృందం వారిచే సంగీత విభావరి ఉంటుంది. 22న శ్రీసత్యసాయి యూనివర్శిటీ 42వ స్నాతకోత్సవంకు ముఖ్యఅతిథులుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌లు పాల్గొని విద్యార్థులకు డాక్టరేట్‌లు, పట్టాలు అందిచనున్నారు. 23న సత్య సాయి 98వ జయంతి వేడుకలు మహాసమాధి వద్ద ప్రత్యేక ప్రార్థనలు, గురువందనం పేరిట ఆలపించి, అనంతరం శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ వార్షిక నివేదికలను ప్రారంభిస్తారు. శ్రీసత్యసాయి స్వర్ణరథోత్సవాన్ని మరియు ఉయ్యాల ఉత్సవాన్ని నిర్వహించి కౌశిక్ చక్రవర్తి బృందం చే ప్రత్యేక సంగీత విభావరి నిర్వహిస్తామని ట్రస్ట్ వర్గాలు తెలియజేశాయి.

# సత్యసాయిజన్మదిన వేడుకలపై ప్రభుత్వం నిర్లక్ష్యం

పుట్టపర్తిటౌన్, నవంబర్ 17, ప్రభాతవార్త

దేశవిదేశాల నుండి భక్తులు పర్యాటకులు సత్యసాయి జయంతి వేడుకలకు హాజరుకానున్న సందర్భంగా ప్రభుత్వ పరంగా తగిన ఏర్పాట్లు చేయడం లేదని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈ నెల 18 నుండి 24వ తేదివరకు జరిగే వేడుకలకు సంబంధించి ఇంతవరకు కనీస మౌళిక సదుపాయాలు కూడా కల్పించడంలోప్రభుత్వం విఫలమైందన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి ఘనంగా నిర్వహించారన్నారు. నేడు ఆ పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదని, సత్యసా యి మానవాళికి ఎన్నో సేవలు అందించారని, సత్యసాయి ట్రస్ట్ సైతం 50 కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వానికి పౌష్టికాహారం పంపిణీకై నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. వేడుకలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వస్తున్నప్పటికీ రోడ్ల మరమ్మత్తులు కానీ, విద్యుత్ దీపాల ఏర్పాట్లు కానీ, మంచి నీటి సదుపాయాలు కానీఏర్పాటు చేయక పో వడం బాధాకరమన్నారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా మున్సిపల్ అధికారులు, ప్రవరి_స్తు న్నారని, ఈ ప్రభుత్వం ప్రత్యే ్గక నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం వహించిం దన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వం నుండి నిధులు తేవడంలో పూర్తిగా విఫలమయ్యారని, ఇప్పటికైనా కనీస మౌళిక సదుపాయాలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.



మాజీమంత్రి పల్లె

# వైకాపా గేలుపు ఖాయం.. తెదేపా ఇంటికి వెళ్లడం ఖాయం.. ప్రభుత్వ విప్ కాపు

బొమ్మనహాళ్, నవంబర్ 17 ప్రభాతవార్త:

త్వరలో జరుగనున్న ఎన్నికల పోరులో తెదేపా ఇంటికి వెళ్లడం ఖాయ మని, వైకాపా గెలుపు అత్యధిక మెజార్టీతో రాష్ట్ర వ్యాప్తంగా మూరుమోగడం వాస్తవమని ప్రభుత్వవిప్ కాపు రామచంద్రారెడ్డి తెలిపారు. పట్టణంలోని ఆర్అండ్‌బి అథితిగృహంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బాబుషూరీటి, భవిష్యత్తు గ్యారెంటీ అనే పేరుతో తెలుగుదేశం నాయకులు ప్రజలను మోసం చేయడానికి మరోసారి వస్తున్నారని, దయచేసి ప్రజలు గమనించి వారిని ఇంటికి సాగనంపాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన హామీలు నేటికి నెరవేర్చకుండా శిలాఫలకాలకే శాశ్వతంగా ఉంచడం తెదేపాకే దక్కిందన్నారు. రుణ మాఫీ పేరుతో చంద్రబాబు గతంలో ప్రతి తెలుగింటి ఆడపడుచుని మో సం చేయడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2014లో ఉచిత సిలెండర్లు ఇస్తామని మోసం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదన్నారు. ఇంటికో ఉద్యోగం పేరుతో గద్దెనెక్కి నేటికి తెలుగు యువత అనేక రాష్ట్రాల్లో వెట్టిచా కిరి చేస్తున్నారని ఆయన మండి ప డ్డారు. త్వరలో చంద్రబాబు జైలు కెళ్లడం ఖాయమని వైకాపా ప్రభుత్వం మరోసారి ప్రభంజనం సృష్టించడమే ధ్యేయంగా ప్రతి వైకాపా కార్యకర్త పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ శివప్ప, వైస్‌ఛైర్మెన్ శ్రీనివాసులు, వలీబాషా, జిల్లా నాయకులు మాధవరెడ్డి, శివారెడ్డి, ఫక్రుద్దీన్, కాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాపు

# చిరుధాన్యాలు, అపరాల సాగుకు రైతులు మొగ్గు చూపాలి

## - జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 17 ప్రభాతవార్త

జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తక్కువ నీటిని వినియోగించి చిరుధాన్యాలు, అపరాల పంటలను రైతులు సాగుచేయాలని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ సూచించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో శు క్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కరువు పరిస్థితుల నేపథ్యంలో ఎక్కువ నీరు అవసరమయ్యే వరి, మొక్కజొన్న, తదితర పంటలు రైతులు సాగుచేయ రాదన్నారు. తక్కువ నీటిని వినియోగించే పంటలను సాగుచేసి నీటిని పొదుపు చేయాలన్నారు. హెచ్ఎల్‌సి కెనాల్‌కు నీరు ఆగిపోయిన నేపథ్యంలో రిజర్వాయర్‌లో నీటి లభ్యత తక్కువగా వుందని ప్రస్తుత పరిస్థితుల్లో సాగునీ టికి నీటిని విడుదల చేయడం సాధ్యంకాని పరిస్థితులు వున్నాయన్నారు. రైతులు జిల్లా యంత్రాంగానికి సహకరించి నీటిని పొదుపు చేసేలా చూడాలన్నారు. రబీ సీజన్‌లో బోర్ల కింద అపరాలు, చిరుధాన్యాలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతు భరోసా కేంద్రాల స్థాయిలో సమావేశాలు నిర్వహించి రాగి, కొర్ర, తదితర పంటలు సాగుచేసే లా చూడాలన్నారు. అనంతరం జిల్లా పరిషత్‌చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ ప్రస్తుతం నెలకొన్న కరువు పరిస్థితుల నేపథ్యంలో రైతులను అన్ని విధాలా ఆదుకోవాలన్నారు. జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వర మ్మ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం జిఓ నెంబర్4 ప్రకారం జిల్లాలో 28 మండలాలను కరువు మండలా లుగా ప్రకటించడం జరిగిందన్నారు. శనివారం నుండి ఆయా మండలాల్లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో పంట నష్టం అంచనా వేసి రైతుల యొక్క వివరాలు తయారు చేయడం జరుగతుం దన్నారు. ఈ నెల 21 నుండి 25వరకు సామాజిక తనిఖీ నిర్వహించి ఏదైనా ఫిర్యాదులు వుంటే స్వీకరించడం జరుగుతుందన్నారు. 26 నుండి 27వతే దీల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించి తుది జాబితాను తయారు చేసి వ్యవసాయ కార్యాలయానికి పంపించడం జరుగుతుందన్నారు. జాబితాను కలెక్టర్ అనుమ తితో పంట నష్టపరిహారం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు ఆలమూరు సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత నాలుగు సంవత్సరాలుగా రైతుల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని, ఏదైనా విపత్తు, వలస పంట నష్టం జరిగినా వెంటనే అదే సంవత్సరంలో పంట నష్టపరిహారం, పంటల బీమా ఇచ్చి రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు. రైతుల కోసం సలహా మండలి ఏర్పాటు చేసి రైతులను సలహాలు, సూచనలు ఇస్తూ మార్కెట్ ధరల ఆధారంగా ప్రత్యా మ్నాయ పంటలు సాగు వివరాలు తెలియచేయడం జరిగిందన్నారు. పశుగ్రాసం కోసం ప్రభుత్వ మరియు బంజారా భూముల్లో బోర్లు వేసి గడ్డిని పెంచడం వల్ల పశుగ్రాసం కొరత నివారించడానికి వీలవుతుందన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన పురుగుమందులు, జిప్సం, జింక్, నీటిలో కరిగేటటువంటి ఎరువులను సరఫరా చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఓ అశోక్‌కుమార్‌రెడ్డి, ఉద్యానశాఖ డిడి రఘునాథరెడ్డి, ఏపిఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, హెచ్ఎల్‌సి ఎస్ఇ రాజశేఖర్, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఇ దేశేనాయక్, ఎల్‌డిఎం సత్యరాజ్, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, రేకులకుంట ఏఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త సహదేవరెడ్డి, ప్రోగ్రెసివ్ రైతులు కృష్ణమూర్తి, రామలింగారెడ్డి, ఏపి సీడ్స్ డిఎం ధనలక్ష్మి, మార్కెటింగ్ ఎడి చౌదరి, ఎడిఎలు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, సలహా మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్



హాజరైన అధికారులు

# పరేడ్ అనేది క్రమశిక్షణకు నిదర్శనం - జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

పుట్టపర్తి, నవంబర్ 17 ప్రభాతవార్త

పరేడ్ అనేది క్రమశిక్షణకు నిదర్శనమని, పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో పరేడ్‌కి ఎంతో ఆవశ్యకత ఉన్నట్లు శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి తెలియజేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఎఆర్ సాయుధ బలగాలు,స్పెషల్ పార్టీ పోలీసులు, హోంగార్డు సిబ్బందితో నిర్వహించి పరేడ్‌ను జిల్లా ఎస్‌పి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ, శరీర ధారుఢ్యం మెరుగుపరుచుకున్నప్పుడే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని, ఇది పోలీస్ వ్యవస్థకు ఎంతో ముఖ్యమన్నారు. జిల్లా పోలీసులందరూ ఆరోగ్యంపై పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి రోజూ గ్రౌండ్ ప్రాక్టీస్ మరవద్దన్నారు. మీరోగ్యం బాగుంటేనే మీ కుటుంబం బాగుంటుందని, మీరు మీ కర్తవ్యాన్ని సమర్థవం తంగా నిర్వహించినప్పుడే సమా జం కూడా శాంతియుతంగా ఉంటుంద న్నారు. ఈ పరేడ్ నందు ఎస్‌పితో పాటు ఆర్‌డిఎస్‌పి జడ్ విజయ్‌కుమార్, ఆర్ఐలు టైటాస్, నారాయణ, రాజశేఖర్ రెడ్డి, ఆర్ఎస్ఐలు ఇతర ఎఆర్‌సిబ్బంది , పోలీస్ బ్యాండ్ సిబ్బంది పాల్గొన్నారు.

**సమస్యలుంటే నా దృష్టికి తీసుకురండి :** పోలీస్ సిబ్బందికి విధుల్లో, ఇతర విషయాల్లో ఏకష్టం వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని, సిబ ్బంది సంక్షేమానికి మొదటిప్రాధాన్యత ఇస్తానని సిబ్బందికి ఎళ్ళవేళాల అందుబాటులో ఉంటానని జిల్లా ఎస్.పి. ఎస్.వి. మాధవ రెడ్డి తెలియజేశారు. శుక్రవారం పోలీస్ పరేడ్ మైదానంలో పోలీస్ దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని సంబంధిత సిబ్బందికి ఎస్‌పి హామీ ఇచ్చారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ పోలీస్ శాఖకు మంచిపేరు తీసుకురావాలని ఎస్‌పి సూచి ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పితో పాటు ఎఆర్‌డిఎస్‌పి జడ్‌విజయ్‌కుమార్, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



పరేడ్‌ను తనిఖీ చేస్తున్న ఎస్‌పి మాధవ రెడ్డి



పోలీస్ దర్బార్‌లో సమస్యలు ఆలకిస్తున్న జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

# గుడిపాడులో గని ఏర్పాటుకు ప్రజాభిప్రాయసేకరణ

యాడికి, నవంబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని గుడిపాడు గ్రామంలో శుక్రవారం పెన్నాసిమెంట్స్ సంస్థ గని అనుమతుల కొరకు నిర్వహించిన పర్యావరణ ప్రజాభిప్రాయసేకరణకు గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులు పాల్గొన్నారు. అమాల్గమేటెడ్ గుడిపాడు, సున్నపురాయి గని, గుడిపాడు, కుందనకోట గ్రామాల్లో సున్నపురాయి ఉత్పాదన సాలీనా 3.2 నుండి 4.50 మిలియన్ టన్నులు మొత్తం ఉత్పా దన 4.55 మిలియన్ టన్నులు, సున్నపురాయి 4.50 మిలియన్ టన్నులు, భూ ఉపరితల మట్టి 0.05 మిలియన్ టన్నులు, గని విస్తీర్ణం 421.096 హెక్టార్లుగా నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. గ్రామస్తుల నుండి మిశ్రమ స్పందన లభించింది. గ్రామం దేశం అభివృద్ధి చెందాలంటే పరిశ్రమలు కావా లని తద్వారా వాటి ఉత్పాదన వల్ల ప్రజల అభివృద్ధి ముడిపడి వుంటుందని, కేవలం తమ స్వలాభం చూసుకుని పేదల అభివృ ద్ధిని విస్మరిస్తే ఎన్ని పరిశ్రమలు వచ్చినా ప్రజలకు ఒనగూరే లాభాలు శూన ్యమని గ్రామస్తులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. గుడిపాడు గ్రామానికి ప్రధాన రహదారి లో వర్షాకాలంలో కూలిన బ్రిడ్జి ఇంతవరకు పునరుద్దరణ చేయకపోవడం శోచనీయమని క్లాస్-1 కాంట్రాక్టర్ చవ్వా గోపాల్‌రెడ్డి తెలిపారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ గనులకు అనుమతులు ఇవ్వాల్సి ందిగా బొంబాయి రమేష్‌నాయుడు తెలిపా రు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాలమ్మ, గ్రామసర్పంచు దండు సావిత్రి, సిఐ శంకర్‌రెడ్డి, ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి, పెన్నా సిమెంట్స్ యాజమాన్యం, సాగర్‌సిమెంట్స్ యాజమాన్యం నాగే శ్వరరావు, శ్రీమన్నా రాయణ, పలువురు ఎన్‌జిఓలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ప్రజాభిప్రాయసేకరణలో మాట్లాడుతున్న దృశ్యం



మైన్స్ వివరాల మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు

# క్రీడా స్ఫూర్తి నింపేలా 'ఆడుదాం ఆంధ్ర' సంబరాలు

## - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

పుట్టపర్తి, నవంబర్ 17, ప్రభాతవార్త

నేటి యువతలో క్రీడాస్ఫూర్తి నింపేలా ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరాలు నిర్వహించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లో ని స్పందన సమావేశ మందిరంలో "ఆడుదాం ఆంధ్ర" కార్యక్ర మం నిర్వహణపై సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్‌తో కలసి జిల్లాలోని అధికారులు, ఎంపిడిఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆడుదాం ఆంధ్ర పేరుతో డిసెంబర్ 15వ తేది నుండి జనవరి 25 వరకు క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలు నిర్వహించే క్రమంలో ముందస్తు అన్ని జాగ్రత్తలు, చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటి నుండి ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని, 15 యేళ్ళు పైబడిన వారు గ్రామ సచివాలయంలో ఆన్‌లై న్‌లో పేర్లు నమోదుచేసుకోవాలన్నారు. క్రీడా పరికరాలను కూడా మండలాలకు పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న పోటీల కోసం ప్రతి మండలంలోకూడా క్రీడా మైదానాలు ఎంపిక చేయాలని, సచివాలయ స్థాయి మొదలుకొని, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడలు కూడా జరుగుతాయనితెలిపారు. ఇప్పటి వరకు 544 క్రీడా మైదానాలకు గాను 350 ఎంపిక చేయడం జరిగిందని, నిష్పక్షపాతంగా క్రీడలు నిర్వహించాలని, గ్రామస్థాయిలో పంచాయతీ కార్యద ర్శులు ఛైర్మన్‌లుగా, మండల స్థాయిలో ఎంపిడిఓలో, అర్బన్‌లో మున్సిపల్ కమీషనర్లు, ఛైర్మన్‌లుగా వ్యవహరిస్తారని కలెక్టర్ తెలిపారు. సచివాలయ వాలం టీర్లు ఇంటింటికి వెళ్ళి క్రీడల పట్ల అవగాహన కల్పించి ఈ పోటీల్లో భాగస్వామ్యం అయ్యేలా చూడాలన్నారు. రాష్ట్రంలో క్రికె ట్‌సహా ఇతర క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అనంతరం పంచా యతీ రాజ్‌అధికా రులతో పలు అంశాలపై కలెక్టర్ సమీక్షి ంచారు. ముఖ్యంగా గ్రామసచి వాలయాలు, ఆర్‌బికెలు, హెల్త్‌క్లీనిక్‌లను సంబంధిత శాఖల అధికా రులు స్వాధీనం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇందులో ఏమైనా సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.



కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

# వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపుకు కృషి చేయాలి - జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 17 ప్రభాతవార్త

వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకు టిడిపి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. తాడిపత్రి పట్టణంలోని మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి నివాసంలో శుక్రవారం పెద్దపప్పూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జె.సి అశ్మితరెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపుకు నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. గతంలో టిడిపి అధికారంలో వున్నప్పుడు తాడిపత్రి పట్టణాన్ని దేశంలోనే మార్గదర్శకంగా నిలబెట్టామని ఇప్పుడు అధికారపార్టీ వారు తాడిపత్రి పట్టణాన్ని అభివృద్ధి చేయలేదని చెబుతున్నారన్నారు. దీనిని టిడిపి కార్యకర్తలు తిప్పి కొట్టాలన్నారు. తాడిపత్రి ఎలా అభివృద్ధి చెందిందో నేడు తాడిపత్రి అంటేనే జె.సి ప్రభాకర్‌రెడ్డి గుర్తొ స్తారన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెద్దపప్పూరు మండలాన్ని ఒక మార్గదర్శక ంగా నిలుపు తామన్నారు. వచ్చేది మన ప్రభుత్వమేనని టిడిపి గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆయన కార్యకర్తలకు దిశా నిర్దేశ ం చేశారు. ఈ కార్యక్రమంలో జె.సి అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న జె.సి అశ్మిత్‌రెడ్డి

## రాష్ట్రస్థాయికి ఇరువురు విద్యార్థినిలు ఎంపిక

యల్లనూరు, నవంబర్ 17 ప్రభాతవార్త

31వ బాలల జాతీయ సైన్స్ కాంగ్రెస్‌కు సంబంధించి జిల్లా కేంద్రంలో నిర్వహించిన పోటీల్లో యల్లనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థినిలు బయిషా, గుల్నాజ్‌లు రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారిని సైన్స్ ఉపాధ్యాయులు రామకోటిరెడిడ, హెచ్ఎం డి.రత్న మ్మ, ఉపాధ్యాయులు, ఎంఇఒ-1 చంద్రశేఖర్, ఎంఇ ఒ-2, తల్లిదం డ్రులు అభినందించారు.



రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినిలు

## 56వ గ్రంథాలయ వారోత్సవాలు




మాట్లాడుతున్న అహుడ చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త

56వ గ్రంథాలయ వారోత్స వాలలో భాగంగా 4వ రోజు శుక్ర వారం అనంతపురం నగరంలో ని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ ఎల్ఎం. ఉమా మోహన్‌రెడ్డి, కార్యదర్శి పి.రమ ఆద్వర్యంలో 4వ రోజు సాయంత్రం 6 గంటలకు కవి సమ్మేళనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా అ హుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, కార్పోరేషన్ చైర్మన్ హరీష్ యాదవ్ విచ్చేశారు. కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులు చంద్రశేఖర్ శాస్త్రి, మధురశ్రీ కొత్తపల్లి సురేష్, ఎం.న ర్సి రెడ్డి, జెన్నే ఆనంద్, మిద్దె మురళీ కృష్ణ, చిలుకూరు లక్ష్మి, మహిధర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఎల్ ఎం.మోహన్‌రెడ్డి, ఉప గ్రంథాలయ అధికారి వి.సుబ్బ రత్నమ్మ, సిబ్బంది, పాఠకులు పాల్గొ న్నారు. తదుపరి బాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్ వారిచే సంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

## ప్రెస్ అకాడమి చైర్మన్‌ను సన్మానించి ఎమ్మెల్యే



ప్రెస్ అకాడమీ చైర్మన్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

కదిరి, నవంబర్ 17 ప్రభాతవార్త

ఏపి ప్రెస్ అకాడమి చైర్మన్ తుమ్మినేని శ్రీనివాసరావును శుక్రవారం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. జర్నలిస్టులకు 3 సెంట్ల స్థలం కేటాయింపును హర్షిస్తూ ప్రెస్ అకాడమి చైర్మన్‌కు శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహుని చిత్రపటాన్ని ఎమ్మెల్యే బహుకరించారు. అనంతరం పలువురు జర్నలిస్టులు శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నెట్టికంటుని సేవలో...గుంతకల్లు రైల్వే డిఆర్ఎం..., జిల్లా ఎఎస్‌పి (అడ్మిన్).., పత్తికొండ ఎమ్మెల్యేలు

గుంతకల్లు, నవంబర్ 17 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనే యస్వామివారి దేవస్థానంకు శుక్రవారం గుంతకల్లు రైల్వే డిఆర్ఎం మనీష్ అగర్వాల్, జిల్లా ఎఎస్‌పి (అడ్మిన్) ఆర్.విజయ్‌భాస్కర్‌రెడ్డి, కర్నూలు జిల్లా పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి తదితరులు వేర్వేరుగా విచ్చేసి శ్రీవారి సేవలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం ఇఓ గురుప్రసాద్ పర్యవేక్షణలో ఆలయ వేదపండితులు, అర్చక బృందంల ఆధ్వర్యంలో వారిని ఆలయ సాంప్రదాయపద్ధతిన స్వాగతించి శ్రీవారి మూలవరుల దర్శనభాగ్యం కల్పించి ప్రత్యేకంగా వారి వారి వంశ గోత్ర నామములతో కుంకుమార్చనల సేవలుగా విశేష పూజల నిర్వహణ చర్యలు చేపట్టారు. తదుపరి ఆలయ మండపంలో అర్చక బృందంచే శ్రీవారి ఆశీర్వచనాలతో ఆలయ అధికారులుగా శ్రీవారి శేషవస్త్రంతో వారిని సత్కరిస్తూ తీర్థప్ర సాదముల వితరణగా అందచే శారు. ఈక్రమంలో రైల్వే డిఆర్ఎం వెంట వివిధ రైల్వేశాఖల అధికారుల బృందం విచ్చేయగా, అలాగే జిల్లా ఎఎస్‌పి రాకతో గుంతకల్లు డిఎస్‌పి యు. నరసింగప్పతో పాటు కసాపురం పోలీసు బృందం తదితరులు హాజరయ్యారు.



శ్రీవారి సేవలో గుంతకల్లు రైల్వే డిఆర్ఎం మనీష్ అగర్వాల్.



శ్రీవారి సేవలో పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి.



శ్రీవారి సేవలో జిల్లా ఎఎస్‌పి (అడ్మిన్) ఆర్.విజయ్‌భాస్కర్‌రెడ్డి, గుంతకల్లు డిఎస్‌పి యు.నరసింగప్ప తదితరులు.